# మాదిరి ప్రశ్నపత్రం - 4

## పదవ తరగతి - తెలుగు

**సమయం: 3 గం॥ 15 ని॥లు**

**సూచనలు:-** I) సమాదానాలు రాయడం ప్రారంభించడానికి ముందు ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణముగా 15 ని॥లు చదివి అవగాహన చేసుకోండి.

II) పార్ట్ - ఏ లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు విడిగా జవాబు పత్రంలో రాయండి.

III) పార్ట్- బి లో ఇచ్చిన అన్ని పత్రృల జవాబులు ప్రశ్నపత్రములోనే రాసి పార్ట్-ఏ జవాబు పత్రముతో జత చేయవలెను.

**సమయం:- 2 గం॥ 45 ని॥లు        పార్ట్-ఏ        మార్కులు: 60**

### I అవగాహన - ప్రతిస్పందన

**అ) ఈ క్రింది పేరాను చదవండి ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1=5**

“మా అన్నవాలి మహా బలశాలి. పెద్దవాడు కనుక మా తండ్రి తరువాత కిష్కింధకు రాజైనాడు. మాయావి అనే వాడికి మా అన్నతో వైరం. ఒకనాటి అర్ధరాత్రి మాయావి కిష్కింధకు వచ్చి వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు. మేమెంతగా వారించిన వాలి వినకుండా వానితో పోరుకు సిద్ధమయ్యాడు. మమ్ములను చూడగానే మాయావి భయంతో వెనుదిరిగి పిక్క బలం చూపాడు. మేము వెంబడించాము. అతడు ఒక పెద్ద భూ గృహంలోకి వెళ్ళాడు. వాలి ఆవేశంతో ఊగిపోతున్నాడు. నన్ను బిలద్వారం దగ్గరే ఉండమన్నాడు. మాయావిని చంపి వస్తానని వెళ్ళాడు. సంవత్సరమైంది అన్న జాడేలేదు. నా ఆశలు అడుగంటాయి.

**ప్రశ్నలు**

1) మాయావి ఎవరికి వైరి?

2) ఒకనాటి అర్ధరాత్రి వచ్చిందెవరు?

3) భూ గృహం అంటే ఏమిటి?

4) ఎవరి జాడ లేదు?

5) బిలద్వారం వద్ద ఎవరున్నారు?

**ఆ) క్రింది పేరాను చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి? 5×1=5**

భారతదేశానికి గర్వ కారణమైన చిత్రకారుడు వడ్డాది పాపయ్య. ఆయన ప్రముఖుల్లో ప్రముఖుడు. అపరబ్రహ్మ, చిత్ర కళాభిమానులకు దోసిళ్ళతో కళామృతాన్ని పంచి ఇచ్చిన కళామూర్తి. తన తండ్రి చిత్ర కళోపాధ్యాయులు కావడంతో తన తండ్రి వద్దనే చిత్రాలు గీయడం నేర్చుకున్నాడు. తన ఐదవ యేటనే రంగులతో "హనుమంతు"ని చిత్రం తొలిసారిగా గీశాడు. తండ్రి ద్వారా నేర్చుకున్నాడు. తొలి గురువు తండ్రే. మలి గురువు రవివర్మ. ఆయన బొమ్మలను విమర్శనాత్మక దృక్పథంతో చూస్తు ఉండేవారు. దైవ సంబంధమైన చిత్రాలు గీశారు

**<u>ప్రశ్నలు</u>**

6.

7.

8.

9.

10.

**ఇ) క్రింది పద్యాలలో ఏదైన ఒక పద్యానికి సమాధానం వ్రాయండి. 1×10=10**

కింది పద్యాన్ని పాదభంగం లేకుండ పూరించి భావం రాయండి.

11. నిరయంబైన -------------------------------వేయేటికన్?

నీ యొడిలోన ----------------------------- మెండుమాతరో!

**కింది పద్యానికి ప్రతి పదార్థం రాయండి.**

"సిరిలేకైన విభూషితుడె యయి భాసిల్లున్ బుధండౌదలన్
గురుపాదానతి కేలనీగి చెవులందున్విన్కి వ్రక్తంబునన్
స్థిర సత్యోక్తి భుజంబులన్వి జయమున్ చిత్తంబునన్ సన్మనో
హర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా నీతివాసస్పతీ!

## II **వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**అ) క్రింది ప్రశ్నలలో ఏవైన 3 ప్రశ్నలకు 5 వాక్యాలలో సమాదానాలు రాయండి? 3×4=12**

12) కీర్తి, సంపద రెండింటిలో ఏది గొప్పదని బలి చక్రవర్తి భావించాడు?

13) "మనసుకు మబ్బు ముసరడంటే" మీరు గ్రహించిన విషయాలను రాయండి?

14) డా॥ సామల సదా శివ గారి గురించి రాయండి?

15) సమాజంలో నేటికి ఉన్న దురాచాలను తెల్పండి?

16) చార్మినార్ కథలు, చారిత్రాత్మ కథలు ఎలానో రాయండి?

17) డా॥ సింగిరెడ్డి నారాయణ రెడ్డి గారి గురించి సొంత మాటల్లో రాయండి.

**ఆ) క్రింది వాటిలో ఏవైన మూడు ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి. 3×7×21**

18) తెలంగాణ తల్లి రగిల్చిన పోరాట స్పూర్తిని రాయండి?

19) శతక పద్యాలలోని "నైతిక విలువలను" వివరింపుము?

20) "లక్ష్యసిద్ధి" అనే పాఠం పేరు సరైనదేనా ఎలా రాయండి?

21) గోలకొండ కోట నిర్మాణము రాయండి?

22) రామాయణం ఆధారంగా ఉత్తమ విద్యార్థికి ఉండవలసిన లక్షణాలు రాయండి?

23) రామలక్ష్మణ, భరతశత్రఘ్నులు ఆదర్శ సోదరులు వివరించండి?

**ఇ) కింది ప్రశ్నలలో ఒక దానికి జవాబు రాయండి. 1×7=7**

24) "తెలుగు భాషా" దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక వచన కవిత రాయుము?

25) "భూమిక" పాఠం ఆధారంగా సంభాషణ రాయండి?

26) అడవులను రక్షణ తెలుపు సూక్తులను రాయండి?

www.sakshieducation.com

## పార్ట్-బి

**సమయం:- 30 ని॥**

**సూచనలు:-** 1) విద్యార్థులు సమాధానాలను ప్రశ్నపత్రంలో కేటాయించిన స్థలంలో రాయాలి?

2) పూర్తి చేసి పార్ట్-బి ప్రశ్నపత్రం పార్ట్- ఏ జవాబు పత్రంలో జత చేయాలి.

### I పదజాలం

**అ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి** **2×1=2**

1) మహమ్మారి:

2) భగీరథ ప్రయత్నం:

**ఆ) కింది వాటికి సరైన సమాధానం గుర్తు ఎ,బి,సి,డి, లను బ్రాకెట్‌లలో రాయండి. 8×1=8**

3) అన్ని జంతువుల్లో కెల్ల చిర్తగండు క్రూరమైనది. చిర్తగండు అర్థం? ( )

ఎ) సింహం బి) పులి సి) మగ చిరుత డి) చిరుత

4) "ఆగ్రహం" అర్థము ( )

ఎ) కోపం బి) కోరిక సి) అలుక డి) రౌద్రం

5) ప్రతి ఒక్కరు పంక్తిలో నుండి వెళ్ళి బంతిలో కూర్చున్నారు. ( )

ఎ) ప్రతి, పంక్తి బి) ప్రతి, బంతి సి) పంక్తి, బంతి డి) బంతి, నుండి

6) "రైతు" పదానికి పర్యాయ పదాలను గుర్తించండి ( )

ఎ) కృషి వలుకు, వ్యవసాయదారుడు బి) సేద్యం చేయువాడు, రైతు

సి) పొలంలో పనిచేసేవారు, కూలివారు డి) రైతులు, రైతులు

7) స్కంధము పదానికి నానార్థాలు గుర్తించండి ( )

ఎ) కొమ్మ, చెట్టు బి) కొమ్మ, ప్రకరణం సి) చెట్టు, పుట్ట డి) చెట్టు, వృక్షం

8) బ్రతుకు, నీళ్ళు, గాలి, నానార్థపదం గుర్తించుము ( )

ఎ) ప్రాణం బి) జీవం సి) ఊపిరి డి) జీవనం

9) అజ్ఞానమనెడు అంధకారాన్ని తొలగించువాడు? ( )

ఎ) ఉపాధ్యాయుడు బి) గురువు సి) టీచర్ డి) పండితుడు

10) "హరుడు" అను పదానికి వ్యుత్పత్యార్థాన్ని గుర్తించండి ( )

ఎ) అంతట తిరుగువాడు బి) ఆకాశంలో చెల్లించేవాడు

సి) ప్రళయకాలమున సర్వమును హరించువాడు డి) ప్రళయ కాలంలో ఉన్నవాడు



www.sakshieducation.com

## II) వ్యాకరణం

**ఇ) కిందివాటికి సరైన సమాధానం గుర్తు ఎ,బి,సి,డి, ను బ్రాకెట్లలో రాయండి. 10×1=10**

11) ఆ+చోటు కలిపి రాయగా ( )

ఎ) ఆచోటు బి) అచ్చోటు సి) అచోటు డి) ఆచ్చోటు

12) ధరాతలమెల్ల ఏ సంధి ( )

ఎ) గుణసంధి బి) ఉత్వ సంధి సి) అత్వ సంధి డి) ఏది కాదు

13) మతిచేత హీనులు సమాస పదం ఏది? ( )

ఎ) మతిచే హీనులు బి) మతిహీనులు

సి) హీనమతి సి) మతినులు

14) "కొత్తబాట" ఏ సమాసం ( )

ఎ) వి.పూ.క. సమాసం బి) వి.ఉ.క. సమాసం

సి) అవ్యయీభావ సమాసం డి) రూపక

15) రాజవదన విగ్రహ వాక్యం రాయండి ( )

ఎ) రాజ ముఖము బి) రాజయొక్క వదనం

సి) రాజువంటి వదనం కలది డి) వదనరాజు

16) అలంకారాలు ఎన్ని రకాలు ( )

ఎ) 2 బి) 10 సి) 14 డి) 12

17) ఉపమేయాన్ని మరొక దానిగా ఊహించి చెప్పడం. ఏ అలంకారం ( )

ఎ) రూపక బి)ఉపమా సి) ఉత్ప్రేక్షా డి) శ్లేషా

18) పద్యంలో ఎన్నో అక్షరానికియతి వేస్తారు ( )

ఎ) మొదటి బి) రెండోవ సి) మూడవ డి) పదొవ

19) ప్రాసయతి ఏ పద్యాలకు వేస్తారు ( )

ఎ) వృత్త పద్యాలకు బి) తేటగీతి సి) ద్విపద డి) కందం

20) నేను రోజు పాఠశాలకు వెళ్ళి చదువుతాను అన్నాడు కిరణ్. ఏ వాక్యం ( )

ఎ) ప్రత్యక్ష వాక్యం బి) పరోక్ష సి) కర్మణీ వాక్య డి) కర్తరీ వాక్యం